
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వికారాబాద్ - మేడ్చల్

గొల్లచెరువు గుర్రెపు డెక్కతో నిండింది. ఈ చెరువు మధ్య భాగం వరకు డెక్క ఆకుతో నిండటంతో నీటి ప్రవాహానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మత్స్య కారుల చేపల పెంపకానికి ఇది జీవనాధారం. బతుకమ్మల నిమజ్జనం కూడా ఈ చెరువులోనే... సబ్ కలెక్టర్, ఇరిగేషన్‌శాఖ కార్యాలయానికి సమీపంలోనే ఉన్నా చెరువు అభివృద్ధిని పట్టించుకోలేదు. చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. - తాండూరు, ఆగస్టు 26



● పత్తి.. ఏపుగా..

వానాకాలం పంటలు రైతులను ఆశల పల్లకీలో ఓలలాడిస్తున్నాయి. కంది, పత్తి చేలు ఏపుగా పెరిగి రైతులను మురిపిస్తున్నాయి. పత్తి చెట్లు ప్రస్తుతం కాయలు వేస్తుండడంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. ఇక ముందు కూడా పంటలకు అనుకూలంగా ఇలాగే వానలు కురిస్తే పత్తి, కంది పంటలో దిగుబడి బాగుంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

- పెద్దేముల్, ఆగస్టు 26



● కమ్మేసిన గుర్రపు డెక్క

గ్రీన్‌బడ్జెట్ కేటాయింపు, వినియోగం వివరాలు (రూ.లక్షలల్లో)

జిల్లా	కేటాయింపు	వినియోగం
రంగారెడ్డి జిల్లా		
పెద్ద అంబర్‌పేట	1055.80	172.00
బడంగపేట	2949.10	1183.53
జల్‌పల్లి	658.37	219.78
మీర్‌పేట	1490.48	304.72
శంషాబాద్	831.96	250.00
తుర్కయాంజల్	1277.61	232.12
మణికొండ	2788.37	1884.96
నార్సింగ్	530.62	395.62
బండ్లగూడజాగీర్	1379.22	402.09
ఆదిభట్ల	454.28	424.63
తుక్కుగూడ	601.50	142.00
మేడ్చల్ జిల్లా		
బోడుప్పల్	2618.33	1055.06
ఫిర్జాదీగూడ	1851.61	1038.18
జవహర్‌నగర్	460.00	148.00
దమ్మాయిగూడ	871.06	391.58
నాగారం	997.23	801.03
పోచారం	749.81	398.63
ఘట్‌కేసర్	664.07	179.69
గుండ్లపోచంపల్లి	785.28	584.92
తూంకుంట	869.69	739.23
నిజాంపేట	3453.57	1904.08
కొంపల్లి	1185.64	562.93
దుండిగల్	1663.00	992.00
మొత్తం	30187.10	14406.78



- ఎక్కడా కానరాని పచ్చదనం
- నాలుగేళ్లలో కేవలం సగం నిధులే ఖర్చు
- శివారు బల్దియాలకు రూ.301.87 కోట్లు విడుదల
- వినియోగించిన నిధులు రూ.144.06 కోట్లే
- ఇందులోనూ వెలుగుచూసిన అక్రమాలు

అటకెక్కిన గ్రీన్‌బడ్జెట్!

పురపాలికల్లో నిరుపయోగంగా నిధులు

అన్నీ ఉన్నా..అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఉంది మున్సిపాలిటీల పరిస్థితి. పలు ప్రభుత్వ పథకాల అమలుకు నిధులు అందుబాటులో ఉన్నా పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో అవి నీరుగారి పోతున్నాయి. మున్సిపాలిటీల్లో అమలు చేస్తున్న గ్రీన్ బడ్జెటే ఇందుకు నిదర్శనం. పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం కేటాయిస్తున్న గ్రీన్ బడ్జెట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా మారుతోంది. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని 23 పురపాలికల్లో ఈ నిధుల వినియోగం గడిచిన నాలుగేళ్లుగా అంతంత మాత్రంగానే ఉంది. గ్రీన్‌బడ్జెట్ కింద ప్రభుత్వం రూ.301.87 కోట్లు విడుదల చేయగా అందులో సగం కూడా ఇప్పటి వరకు ఖర్చు పెట్టలేదు. కొన్నిచోట్ల కనీసం 20శాతం నిధులు కూడా ఖర్చుపెట్టకపోవడం గమనార్హం.

(రంగారెడ్డిజిల్లా ప్రతినిధి/మేడ్చల్, ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం అట్టహాసంగా మున్సిపాలిటీల పరిధిలో పచ్చదనాన్ని పెంచేందుకు గ్రీన్ బడ్జెట్ కింద నిధులు విడుదల చేసింది. కానీ వాటిని వినియోగించడంలో మాత్రం పాలకవర్గాలు విఫలమవుతున్నాయి. దీంతో వచ్చిన నిధులు వచ్చినట్లు బ్యాంకుల్లోనే మూలుగుతున్నాయి. నగర శివారులోని 23 బల్దియాలకు నాలుగేళ్లుగా ప్రభుత్వం విడుదల చేసిన నిధుల్లో కనీసం సగం కూడా వినియోగించలేదంటే అతిశయోక్తి కాదు. గ్రీన్ బడ్జెట్ కింద దండిగా నిధులు ఉన్నప్పటికీ వీటిని ఉపయోగించుకోవడం గమనార్హం. ఇందులో పాలకవర్గాల పాపాలు కూడా ఉన్నాయి. పెద్దఅంబర్‌పేట, బడంగపేట, మీర్‌పేట, తుర్కయాంజల్, తుక్కుగూడ పురపాలికల్లో కనీస స్థాయిలో కూడా ఈ నిధులు ఖర్చుపెట్టలేదు.

అంతంతమాత్రంగానే మొక్కలు నాటే ప్రక్రియ

పురపాలికల్లో పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏటా గ్రీన్ బడ్జెట్ కింద నిధులు మంజూరు చేస్తోంది. ఈ నిధులతో పురపాలికల్లోని పార్కులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, స్కూళ్లు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలి. అలాగే వీటి సంరక్షణకు ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ స్కూళ్లకు ఈ నిధుల్లో పదిశాతం ఖచ్చితంగా ఖర్చుపెట్టాలనే నిబంధన పెట్టారు. వాస్తవానికి హరితహారం పథకం ప్రారంభమైన సమయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని భావించిన ప్రభుత్వం గ్రామ, పట్టణ



ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో పాలకవర్గ సభ్యులను భాగస్వాములుగా చేసింది. కనీస స్థాయిలో మొక్కలు నాటకున్నా, నాటిన మొక్కలు బతకకపోయినా స్థానిక పాలవర్గాలను బాధ్యులుగా చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హరితహారం పథకం ప్రారంభ సమయంలో కొందరిపై చర్యలు కూడా తీసుకున్నారు. అయితే తరువాత దీనిపై ప్రజా ప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. దీంతో చివరకు ఈ కార్యక్రమం పట్టణ ప్రాంతాల్లో నీరుగారి పోయింది. ఈ పథకం కింద పురపాలికలకు ప్రత్యేకంగా కేటాయించిన గ్రీన్ బడ్జెట్ నిధులు కూడా సద్వినియోగం చేసుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి. నగర శివారు మున్సిపాలిటీల్లోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లో కూడా హరితహారం కార్యక్రమం ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. ఈ ఏడాది మొక్కలు నాటే కార్యక్రమం అంతంత మాత్రంగానే సాగుతోంది.

తప్పుడు రికార్డులతో..

గ్రీన్ బడ్జెట్ నిధులు పలు చోట్ల భారీగా దుర్వినియోగమవుతున్నాయి. అసలు ఈ నిధులు అంతంత మాత్రంగా ఖర్చుచేస్తున్నప్పటికీ ఇందులో కూడా అక్రమాలు జరుగుతున్నాయి. మొక్కలు నాటకుండానే నాటినట్లు రికార్డులు చూపుతున్న ఉదంతాలు కూడా గతంలో వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వమే నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు ఉచితంగా అందజేస్తోంది. అయితే మొక్కలు నాటేందుకు అయ్యే ఖర్చులో వీటి సంరక్షణ ఖర్చులు కొన్ని చోట్ల అధికంగా చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల ప్రైవేటు నర్సరీల నుంచి కూడా మొక్కలు కొనుగోలు చేసి బిల్లులు రాబట్టుకుంటున్నారు. ప్రభుత్వం వీటన్నింటిపై దృష్టిపెట్టి హరితహారం కార్యక్రమం ముందుకు తీసుకునేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



కుక్కల బోనులను పరిశీలిస్తున్న వెంకటయ్య

470 వీధికుక్కల గుర్తింపు

- పరిగిలో శునకాల నియంత్రణకు చర్యలు
- మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య

పరిగి,ఆగస్టు 27: పరిగి పట్టణంలో 470 వీధికుక్కలను గుర్తించామని, ప్రజలకు కుక్కల బెడద ఉంచి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పరిగి మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య తెలిపారు. కుక్కల సంతతిని తగ్గించేందుకు పరిగిలో శస్త్రచికిత్స కేంద్రాన్ని మంగళవారం అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇటీవల కుక్కకాటు ప్రమాదాలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటుందన్నారు. వీధుల్లో సంచరించే కుక్కలను పట్టుకొచ్చి సంతానం కాకుండా శస్త్ర చికిత్సలు చేయిస్తామని తెలిపారు. ఐదురోజులు పరిశీలించి తర్వాత వాటిని వదిలిపెడతామన్నారు. కుక్కల సంతతిని నియంత్రణతో పాటు, అవి కరిచినా ఏమీ కాకుండా అవసమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెంపుడు కుక్కలు కూడా ఈ కేంద్రానికి తీసుకవచ్చి శస్త్ర చికిత్సలు చేయించుకోవ్వని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



గుండాల్ పాఠశాలలో విద్యార్థులను చదివిస్తున్న రేణుకాదేవి

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

- డీఈవో రేణుకాదేవి

దోమ, ఆగస్టు 27: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా విద్యాధికారిణి రేణుకాదేవి అన్నారు. గుండాల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో వసతులను పరిశీలించి, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్‌కు సంబంధించి బేస్‌లైన్ పరీక్షల నిర్వాహణ గురించి పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులను సూచించారు. రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి రాము, ఉపాధ్యాయులు, సీఆర్‌పీ రఘుసింగ్ తదితరులు పాల్గొన్నారు.



- ఆకలితో అలమటిస్తున్న విద్యార్థులు
- ఉదయం వస్తే ఇంటికి వెళ్లేంత వరకు తప్పని పస్తులు
- మధ్యాహ్న భోజనం అమలైతే జిల్లాలో 10వేల మంది విద్యార్థులకు ప్రయోజనం
- గత ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలుకు నోచుకోని వైనం
- కాంగ్రెస్ ప్రభుత్వమైనా అమలు చేయాలని విద్యార్థుల విన్నపం

బువ్వేది?

ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఎప్పుడో?

వికారాబాద్, ఆగస్టు 27(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కలగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మాదిరిగానే ప్రభుత్వ జూనియర్, మోడల్ కళాశాలల్లోని ఇంటర్ విద్యార్థులకు, డిగ్రీ, డీఎడ్, బీఎడ్, డీఎడ్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేసే ప్రతిపాదనకు గత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థుల సంఖ్యను పెంచడానికి...

జిల్లాలో 12 ప్రభుత్వ జూనియర్, తొమ్మిది మోడల్ కళాశాలలు, నాలుగు ప్రభుత్వ, రెండు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రభుత్వ డైట్, ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో 10 వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఈ విద్యార్థుల్లో అధికంగా ప్రభుత్వ జూనియర్, మోడల్, డిగ్రీ, పాలిటెక్నిక్, డైట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో ఉంటారు. ఏటేటా తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని గత రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలుకు నోచుకోని విషయం తెలిసిందే.

గ్రామాల నుంచి మండల, నియోజకవర్గ కేంద్రాలకు కళాశాల చదువుల కోసం వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఇబ్బందికరంగా మారింది.

ఇంటికొచ్చేంతవరకూ...

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుండగా, డిగ్రీ కళాశాలల తరగతులు ఉదయం 10 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతున్నాయి. కళాశాలలకు వచ్చే విద్యార్థుల్లో కొందరు భోజనం చేసి మధ్యాహ్నానికి లంచ్ బాక్సు తీసుకుని వస్తుండగా, మరికొందరు ఉదయం తమ ఇళ్ల వద్ద భోజనం వస్తున్నారు. బాక్సు తెచ్చుకోని విద్యార్థులు కళాశాల ముగిసే వరకు ఆకలితోనే అలమటిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం చేయక ఆకలికి అలమటించే విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను సక్రమంగా అర్థం చేసుకోలేకపోతున్నారు. అంతే కాకుండా ఎదిగే వయస్సుకు సరిపడా పోషకాలు పొందక బలహీనంగా మారుతున్నారు. ఉదయంవస్తే.. ఇంటికి వెళ్లేంత వరకు పస్తులు ఉండాల్సి వస్తోందని పలువురు విద్యార్థులు వాపోతున్నారు.

పేద విద్యార్థులకు ప్రయోజనం

ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చాలా వరకు పేద విద్యార్థులు ఉన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల్లో కొందరు తమ వెంట లంచ్ బాక్సు తెచ్చుకుంటే, మరికొందరు భోజనం తెచ్చుకోకుండా కళాశాలలకు హాజరవుతున్నారు. లంచ్ బాక్స్ తెచ్చుకోని విద్యార్థులు సాయంత్రం వరకు తమ కడుపు మాడ్చుకుని పాఠాలు వింటున్నారు. కొందరు విద్యార్థులు భోజనం చేసే సమయంలో కర్రీపఫ్, సమోసా వంటివి తిని ఆకలిని కొంత వరకు నియంత్రించుకుంటున్నారు. మధ్యాహ్నం భోజనం చేయని విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలపై సక్రమంగా దృష్టి సారించలేక పోతున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తే ఎంతో మంది పేద విద్యార్థులకు ప్రయోజనం కలుగనుంది. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే పేద విద్యార్థులకు ప్రయోజనం కలగడమే కాకుండా ప్రభుత్వ కళాశాలలకు మరింత ఆదరణ పెరిగే పెరిగే అవకాశం ఉంది.



వికారాబాద్ ప్రభుత్వ కళాశాల



దుద్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

ఫార్మా కంపెనీలకు భూములివ్వం

- పురుగుల మందు డబ్బాతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన

బొంరాస్‌పేట్, ఆగస్టు 27: వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల పరిధిలోని లగచర్ల శివారులో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీలకు భూములు ఇచ్చేది లేదంటూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. పోలెపల్లిలోని సర్వే నెం.67లో భూములు కోల్పోతున్న రైతులు మంగళవారం దుద్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అందులో తూర్పు రాజమ్మ చావనైనా చస్తాం కానీ భూమి ఇచ్చేది లేదంటూ పురుగుల మందు డబ్బా పట్టుకుని నిరసన వ్యక్తం చేసింది. గమనించిన తోటి రైతులు ఆ డబ్బాను తీసుకుని పడేశారు. ఏళ్లుగా భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు ప్రభుత్వం అన్యాయం చేయరాదని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15
శివశక్తి 70ఎంఎం - కర్మాన్ 11.15,2.30,6.15,9.30
దేవి 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
సాయిరాం - మల్కాజ్‌గిరి 7.30,11.15,2.30,6.15,9.30

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు పీపీగా సుధాకర్‌రెడ్డి



వికారాబాద్, ఆగస్టు 27(ఆంధ్ర జ్యోతి): వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సుధాకర్‌రెడ్డిని నియమిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. కొడంగల్‌కు చెందిన సుధాకర్‌రెడ్డి స్థానిక కోర్టులోనే కాకుండా ఇతర కోర్టుల్లోనూ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు పీపీగా సుధాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారు. గురువారం వికారాబాద్ జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయన బాధ్యతలు చేపడతారు.



హాస్టల్‌లో వంటకాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

హాస్టల్ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

యాచారం, ఆగస్టు 27: మండల కేంద్రానికి సమీపంలో ఉన్న బీసీ గురుకుల హాస్టల్‌ను మంగళవారం ఎంపీడీవో నరేందర్‌రెడ్డి తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టల్‌ను తనిఖీ చేసి విద్యార్థులకు సమస్యలేమైనా ఉన్నాయా? అని తెలుసుకున్నానని ఎంపీడీవో చెప్పారు. హాస్టల్‌లో మూత్రశాలలు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. రోగాలన్నీ అపరిశుభ్రత వల్లే వస్తాయన్నారు. విద్యార్థులు చేతులు కడుక్కునేందుకు ట్యాప్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తమ సొంత పిల్లల్లాగే విద్యార్థులను చూసుకోవాలని సూచించారు. ట్యాంకును వారవారం శుభ్రం చేయించాలన్నారు. మెనూ ప్రకారంగా భోజనం వడ్డించాలని, పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు వడ్డించాలని ఆదేశించారు. హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు గుర్తించారు. వారికి వైద్యం చేయించాలని హాస్టల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. తాను మళ్లీ తనిఖీకి వచ్చేలోగా ఏ సమస్యా లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి ఎంపీడీవో భోజనం చేశారు. కూరగాయల భోజనం బాగుందన్నారు.

యువకుడికి సీఎం అభినందన

● సివిల్స్ ప్రిలిమ్స్‌లో సత్తాచాటిన జయకృష్ణ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి అభయ హస్తం చెక్కు అందుకుంటున్న జయకృష్ణ

మహేశ్వరం, ఆగస్టు 27: కృషి, పట్టుదలుంటే అనుకున్నది సాధించొచ్చని నిరూపించాడు పేద కుటంబానికి చెందిన యువకుడు. మహేశ్వరం మండలం తుమ్మలూరుకు చెందిన గడ్డమీది యాదయ్య కుమారుడు జయకృష్ణ ప్రభుత్వ స్కూళ్లలో చదివి యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి అభినందనలు అందుకున్నాడు. సోమవారం సాయంత్రం హైదరాబాదులో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా లక్ష రూపాయల చెక్కును అందుకున్నాడు. జయకృష్ణను తుమ్మలూరు వాసులు అభినందించా రు. ఐఏఎస్ సాధనే లక్ష్యం అన్న జయకృష్ణ మాట్లాడుతూ.. ఉన్నత విద్య అభ్యసన, ఉద్యోగాల సాధనకు కృషి పట్టుదల ముఖ్యం అని, ఇందుకు పేదరికమేమీ అడ్డు కాదన్నారు. ఐఏఎస్ కావాలన్న తపనతోనే చదువుతున్నానని చెప్పాడు. జయకృష్ణను సన్మానించిన వారిలో గ్రామ యువకులు యాదగిరి, శ్రీశైలం, లింగారెడ్డి, చోటూ, కార్తీక్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

మహిళకు డెంగీ


పెద్దేముల్, ఆగస్టు 27: పెద్దేముల్ మండలం ఇందూరులో ఓ మహిళ డెంగీ జ్వరంతో బాధపడుతోంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇందూరుకు చెందిన నర్సింహులు తన కూతురు జ్యోతిని కర్ణాటకలోని చాంగ్లేరు వ్యక్తికిచ్చి పెళ్లి చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జ్యోతి సోదరుడికి రాఖీ కట్టేందుకు తల్లిగారింటికొచ్చింది. రెండు రోజులకు జ్వరం రావడంతో ప్రైవేట్ వైద్యుడి వద్ద చికిత్స చేయించారు. జ్వరం తగ్గకపోవడంతో వైద్య పరీక్షలు చేయగా డెంగీ సోకినట్లు నిర్ధారణైంది. చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యంగా నిలకడగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు.

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్
RUSHIKESHWAR FILM 9849076540

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 9.30pm
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.00pm
AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 7.00pm
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 8.00am

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రేపే బ్రహ్మాండమైన విడుదల



SHIVA SAI FILMS

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
GANESH BHARI - 9296509333

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA THRO GANESH BHARI 9296509333

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



SAB CREATIONS THRO PRK FILMS 9154578901 / 8919077130

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00am
SHIVA SAI FILMS

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మికళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
DEEPA ARTS 9133164555



ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో అనురాధ

చెట్లను నరికితే చర్యలు

నవాబుపేట, ఆగస్టు 27: ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో అనురాధ అన్నారు. 'హరితహారం మొక్కలపై గొడ్డలి వేటు' శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం మైతాప్‌ఖాన్‌గూడను ఎంపీడీవో సందర్శించారు. ఆమె మాట్లాడుతూ విద్యుత్ శాఖ లైన్‌మన్ శంకర్ ఇష్టానుసారం చెట్లను నరకడం ఏమిటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఈ ప్రమోద్, లైన్‌మన్ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి నితిన్‌లు ఎంపీడీవోకు వివరణిచ్చారు.

జానపద కళలను కాపాడుకుందాం

కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య


విలేకరులతో మాట్లాడుతున్న జానపద కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణయ్య

బొంరాస్‌పేట్, ఆగస్టు 27: రాష్ట్రంలో ఉన్న జానపద కళలను కాపాడుకుంటూ ముందు తరాలకు వారధిగా ఉందామని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం బొంరాస్‌పేట్‌లోని జహంగిర్ పీర్ దర్గా వద్ద విలేకరులతో మాట్లాడారు. డప్పు, ఒగ్గుడోలు, బైండ్ల జామడికె, బుడగజంగాలు, తోలుబొమ్మలు, యక్షగానాలు, వీధి నాటకాలు ఇలా తెలంగాణ ప్రాంతంలో ఎన్నో జానపద కళలు ప్రజలకు ఆహ్లాదం, ఆనందం కలిగిస్తాయన్నారు. ఈ నెల 29న కోస్గిలోని ఏబీకే ఫంక్షన్ హాల్లో జానపద జాతర కార్యక్రమాన్ని తాలూకా జానపద కళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గంలోని కళాకారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమానికి కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు వంగ శ్రీనివాస్‌గౌడ్, లింగయ్య, హరికృష్ణ, రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో డప్పు కళాకారులు సాయిలు, కేశవులు, శకనప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్


వికారాబాద్ మార్కెట్‌ను సందర్శిస్తున్న ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి

వికారాబాద్, ఆగస్టు 27 : రైతు బజారులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మునిసిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ స్పీకర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి రైతు బజారు, కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడి పరిస్థితులను వ్యాపారులను, రైతులను అడిగి తెలుసుకున్నారు. వర్షం పడే సమయాల్లో రైతు బజారులో కలుగుతున్న ఇబ్బందులు, సౌకర్యాలు, రోడ్లపై కూర్చునే తీరును రైతులు వివరించారు. ట్రైనీ కలెక్టర్ వెంట మునిసిపల్ చైర్‌పర్సన్ మంజుల, కమిషనర్ జకీర్ అహ్మద్, కౌన్సిలర్ శ్రీదేవి, నాయకులు సదానందరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏసు, ఇంజినీర్ శ్రీనివాస్, మునిసిపల్ సిబ్బంది ఉన్నారు.

తోడికోడళ్ల కృషి

- డబిల్‌పూర్‌లో ఐదు నూతన తరగతి గదులు
- రూ.కోటితో నిర్మించనున్న స్వచ్ఛంద సంస్థ
- నేడు పనులను ప్రారంభించనున్న 'ఒసాట్' ప్రతినిధులు


డబిల్‌పూర్ పాఠశాల


మాజీ ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గీత

మేడ్చల్ టౌన్, ఆగస్టు 27: తమ సొంతూరుపై అభిమానాన్ని చాటుకున్నారు ఆ తోడి కోడళ్లు. మొన్నటి వరకు ఒకరు ఎంపీపీగా, మరొకరు సర్పంచ్‌గా పనిచేశారు. రాజకీయ పలుకుబడితో గ్రామ పాఠశాలకు రూ.కోటి వెచ్చించి ఐదు తరగతి గదులను నిర్మించేందుకు ఓ స్వచ్ఛంద సంస్థను ఒప్పించారు. వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ మండలం డబిల్‌పూర్ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత ఉంది. మాజీ ఎంపీపీ రజిత, మాజీ సర్పంచ్ గీత పాఠశాల గదుల నిర్మాణానికి ఎన్ఆర్ఐల అంతర్జాతీయ సంస్థ ఒసాట్(వన్ స్కూల్ ఎట్ ఎ టైమ్)కు గత జనవరిలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారు. రజిత, గీతలు తమ ప్రయత్నంతో ఆ సంస్థను ఒప్పించారు. ఒసాట్ సంస్థ రూ.కోటి నిధులతో జడ్పీ పాఠశాలకు ఐదు క్లాస్‌రూమ్‌లను నిర్మించనుంది. బుధవారం(నేడు) సంస్థప్రతినిధులు గ్రామానికొచ్చి పనులను ప్రారంభిస్తారు. తరగతి గదులను నిర్మించే బాధ్యతను ఒసాట్ సంస్థలో సభ్యత్వం ఉన్న సైన్‌కార్న్ సాఫ్ట్‌వేర్ ఇండియా చేపట్టనున్నారు. బెంగళూరు సంస్థ ప్రతినిధి నిర్మలాజైపుల్లూర్ పనులను ప్రారంభిస్తున్నారు. తమ గ్రామానికి ఎన్ఆర్ఐల సంస్థ ఒసాట్ ఆర్థికసాయం అందజేయడం గొప్ప విషయం అని రజితరాజమల్లారెడ్డి, గీతాభాగ్యరెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

శామీర్‌పేట, ఆగస్టు 27: తూంకుంట మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మెజారిటీ సభ్యులు హాజరుకాక మీటింగ్‌ను వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. మంగళవారం ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటగోపాల్ సమావేశాన్ని తలపెట్టారు. కోరం సభ్యులు హాజరుకాలేదని చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రకటించారు. సమావేశం నిర్వహించకముందే చైర్మన్ కొందరు సభ్యులతో సంతకాలు చేయించి సమావేశాన్ని వాయిదా వేయడం సరికాదని నాలుగో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మరో కౌన్సిలర్ రజనీవేణుగోపాల్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించక ముందే సభ్యులతో చైర్మన్ సంతకాలెలా చేయిస్తారని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ ఇలాంటి అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

భూలక్ష్మి అమ్మవారి ఆలయంపై దాడి

- హిందూ సంఘాల ఆందోళన

సంతోష్‌నగర్, ఆగస్టు 27(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సంతోష్‌నగర్ పరిధి రక్షాపురం కాలనీలో గల భూలక్ష్మి ఆలయంపై సోమవారం రాత్రి కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. ఆలయ తలుపులు బద్దలు కొట్టి విగ్రహాలను ధ్వంసం చేశారు. స్థానికులు, భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధులు, పెద్ద ఎత్తున ఆలయం వద్దకు తరలివచ్చి నిరసన చేపట్టారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. బీజేపీ నాయకులు చేరుకుని సంఘీభావం తెలిపారు. పోలీసు అధికారులు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర హామీతో సోమవారం అర్ధరాత్రి ఆందోళనకారులు శాంతించారు. మంగళవారం బీజేపీ నాయకురాలు మాధవీలత, పార్టీ కార్యకర్తలతో కలిసి ఆలయం వద్ద ధర్నా చేపట్టారు. పోలీసులు ఆలయ పరిసరాల్లోని దుకాణాలను మూసివేయించారు. మాధవీలత మాట్లాడుతూ.. గోకులాష్టమి రోజే ఇలాంటి సంఘటన జరగడం బాధాకరం అన్నారు. చంద్రాయణగుట్ట ఎమ్మెల్యే, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ వచ్చి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా విగ్రహాల ధ్వంసం కేసు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారని తెలిసి బీజేపీ, హిందూ సంఘాల నేతలు సంతోష్‌నగర్ పోలీస్‌స్టేషన్ ముట్టడికి యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకొని పంపించేశారు.

ప్రమాదకరంగా రోడ్లు

ఎక్కడికక్కడ గుంతలు ● వాహనదారుల ఇబ్బందులు


అంగడి చిట్టెంపల్లి-లాల్‌పహాడ్ రోడ్డులో దిగబడిన లారీ(ఫైల్)

పూడూరు, ఆగస్టు 27 : కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో పూడూరుతోపాటు మండల పరిధి గ్రామాల్లో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. భారీ గుంతలతో రోడ్లు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. పూడూరు నుంచి మైసమ్మగడ్డ తండాకు వెళ్లే రోడ్డు, మేడికొండ వెళ్లే రోడ్డు, బిజాపూర్-సోమన్‌గుర్తి మన్నెగూడ-చెన్‌గోముల్ రోడ్లు పూర్తిగా పాడయ్యాయి. బైక్‌లు, బస్సులు, లారీలు, ఆటోలు ఇలా ఏ వాహనం కూడా సురక్షితంగా గమ్యస్థానానికి చేరలేని పరిస్థితులేర్పడ్డాయి. రోడ్లన్నీ వర్షాలకు ధ్వంసమయ్యాయి. అలాగే సరుకు రవాణా ట్రక్కులు వంటి భారీ వాహనాల రాకపోకలతో గుంతలు రోజుకింత ఎక్కువవుతున్నాయి. ఏ ఒక్క రోడ్డు కూడా మరమ్మతులు చేయడం లేదని, కొత్త రోడ్లు వేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా వానకాలంలో వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావంటున్నారు. తండాలు, హైవేకు ఆనుకొని ఉన్న గ్రామాలు, పట్టణాలు ఇలా అన్ని చోట్లా రోడ్లు దెబ్బతిన్నాయి. చిట్టెంపల్లి-లాల్‌పహాడ్ రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. గుంతల రోడ్లతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు పక్కన ఓ హోటల్ యజమానే గుంతలను సూచిస్తూ బోర్డు ఏర్పాటు చేశాడు. కానీ అధికారులు మాత్రం గుంతల రోడ్లకు మర్మతులు చేయించడం లేదని వాహనదారులు, ప్రజలు అంటున్నారు.


గుంతలమయంగా వికారాబాద్-హైదరాబాద్ రోడ్డు

ఐదేళ్లుగా కంకరతేలిన రోడ్డుపైనే ప్రయాణం



అంగడి చిట్టెంపల్లి గేట్ నుంచి కంకల్ మీదుగా లాల్‌పహాడ్ వెళ్లే రోడ్డు ఐదారేళ్ల నుంచే కంకరతేలింది. ద్విచక్రవాహనదారులు రోజూ ఒక్కరైనా ప్రమాదం బారిన పడుతున్నారు. కంకరతేలిన రోడ్లపై వాహనాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. పంక్చర్లు అవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే ఈ రోడ్డును బాగుచేయాలి. **- రాజు, చెన్‌గోముల్**


చేవెళ్లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సాయిరాం


ఆలయ పుష్కరిణిని పరిశీలిస్తున్న అధికారులు

వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదు

చేవెళ్ల, ఆగస్టు 27: వినాయక ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, ఏసీపీ బంటు కిషన్ తెలిపారు. మంగళవారం చేవెళ్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాలన్నారు. మండపాలకు పోలీసు శాఖ అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద మద్యం, ఇతర ఎలాంటి మత్తుపదార్థాలు వినియోగించొద్దన్నారు. డీజేలు, లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదన్నారు. అనంతరం లక్ష్మీవేంకటేశ్వర ఆలయ పుష్కరిణిని గణేశ్ నిమజ్జనాల కోసం అధికారులు పరిశీలించారు. సమావేశంలో తహసీల్దార్ కృష్ణయ్య, సీఐలు భూపాల్‌శ్రీధర్, వెంకటేశం, ఎంపీడీవో హిమబిందు, ఎంపీవో విఠలేశ్వర్, ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన అధికారులు


చెరువును పరిశీలిస్తున్న డీసీపీ రాజేష్, కమిషనర్ సుమన్‌రావు

శంషాబాద్, ఆగస్టు 27: వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసే కాముని చెరువును మంగళవారం శంషాబాద్ డీసీపీ రాజేష్, మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు, వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. వినాయక విగ్రహాలను ఏ రూట్లో తీసుకురావాలి, వాహనాలను ఎక్కడ పార్క్ చేయాలి, ఎక్కడెక్కడ లైట్లు వేయాలి, నిమజ్జనోత్సవాలకు వచ్చే వారికి తాగునీరు, శానిటేషన్ వంటి సదుపాయాలు ఎలా కల్పించాలనే వాటిపై చర్చించి పరిశీలించారు. నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి పరిశీలించనున్నట్టు కమిషనర్ చెప్పారు.

ఫలించిన ఎమ్మెల్యే ప్రయత్నం

- పరిహారమందని రైతులకు భరోసా
- గ్రామస్తులతో రెవెన్యూ అధికారుల సమావేశం


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటమాధవరావు

కొత్తూర్, ఆగస్టు 27 : మండల పరిధి సిద్ధాపూర్‌లోని అసైన్డ్ భూమి రైతులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా కల్పించారు. గ్రామంలో 315ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో వందల మంది రైతులకు ప్రభుత్వం అసైన్ చేసింది. ఈ భూమిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీజీఐఐసీకి అప్పగించింది. రైతులకు కొంత పరిహారమిచ్చింది. పరిహారంలో అవకతవకలు జరిగాయని, నిజమైన రైతులకు పరిహారమందలేదని, బీఆర్ఎస్ నాయకులు చెప్పిన పేర్లనే జాబితాల్లో నమోదు చేయించారని గ్రామస్తులు గతంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు తెలిపారు. విచారణ జరిపించాలని కోరారు. అసైన్డ్ భూమిలో గ్రామావసరాలకు 20ఎకరాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఇదే అంశాన్ని ఎమ్మెల్యే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. మంత్రి స్పందిస్తూ ప్రజావసరాలకు 20ఎకరాల కేటాయించాలని, పరిహారం అందని రైతులకు పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. దీంతో షాద్‌నగర్ ఆర్డీవో వెంకటమాధవరావు, కొత్తూరు తహసీల్దార్ రవీందర్‌రెడ్డి మంగళవారం సిద్ధాపూర్‌లో గ్రామస్తులతో సమావేశమయ్యారు. పరిహారమందని రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఆర్డీవో మాట్లాడుతూ 278 సర్వే నంబర్లో ప్రజావసరాలకు 20ఎకరాలు కేటాయిస్తామన్నారు. పరిహారం రాని రైతులకు రెండు నెలల్లో అందేలా కృషిచేస్తామన్నారు. పరిహార అవకతవకలపై విచారణ చేస్తామని పేర్కొన్నారు. అవకతవకలకు పాల్పడ్డట్టు తేలితే చర్యలు తప్పవన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శేఖరెడ్డి మాట్లాడుతూ.. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ కృషితోనే అవసరాలకు 20 ఎకరాలు కేటాయించారన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సహదేవ్‌రెడ్డి, సర్వేయర్ వెంకటేష్, నాయకులు జంగయ్య, పాషా, రాంచందర్, నుస్రత్‌బేగం, బాను, జాఫర్, ఖాజా, మైసమయ్య, రామయ్య, కుమార్, తిరుపతిరెడ్డి, గోపాల్, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ మద్య నిషేధానికి గ్రామస్తుల తీర్మానం


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

వికారాబాద్, ఆగస్టు 27: తమ గ్రామంలో సంపూర్ణ మద్య నిషేధం విధించాలని వికారాబాద్ జిల్లా గోధుమగూడ గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం మాజీ సర్పంచ్ అనితసత్తయ్యగౌడ్, మాజీ ఉప సర్పంచ్ నర్సిములు, గ్రామస్తులు కలిసి అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు తీర్మానపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరికి మద్యపాన వ్యసనంతో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, చిన్న వయసులోనే యువత పెడదారి పడుతోందని అన్నారు. ఇలాంటి వాటికి శాశ్వత పరిష్కారంగా గ్రామంలో మద్య నిషేధాన్ని అమలు చేయాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.


అనురాగ్ యూనివర్సిటీ వద్ద ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనురాగ్ యూనివర్సిటీ వద్ద ఆందోళన

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 27: చెరువు బఫర్ జోన్లలో కాలేజీలు కట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న అనురాగ్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. బఫర్ జోన్‌లో భవనాలు కట్టి యూనివర్సిటీ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న అనురాగ్ వర్సిటీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల్లోని భవనాలను కూల్చితే విద్యార్థుల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులు వచ్చి ధర్నా చేస్తున్న నాయకులను అక్కడి నుంచి పంపించారు. కార్యక్రమంలో అన్వర్, వంశీవర్ధన్, అరుణ్, హరీష్, మహేష్, భానుప్రకాశ్, వినోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ బౌలర్‌గా తాజ్దార్

ఐదు వికెట్ల సాధన



మేడ్చల్ టౌన్, ఆగస్టు 27: రాష్ట్రస్థాయిలో జరిగిన ఏ-2 డివిజన్ రెండు రోజుల లీగ్ చాంపియన్‌షిప్ క్రికెట్ పోటీల్లో మేడ్చల్‌కు చెందిన విద్యార్థి షేక్ తాజ్దార్ బౌలింగ్‌లో ప్రతిభ చూపి 5 వికెట్లు సాధించాడు. మంగళవారం ఘట్‌కేసర్‌లో ఏఎస్‌సీజీ-2 గ్రౌండ్‌లో నిర్వహించిన పోటీల్లో విజయనగర్ టీం తరపున ఆడి 9 ఓవర్లలో 32 పరుగులిచ్చి 5 వికెట్లు తీశాడు. బౌలింగ్‌లో ప్రతిభ చూపిన తాజ్దార్‌ను కోచ్ మన్సూర్ అభినందించారు.

ప్రభుత్వంపై దుష్ప్రచారం తగదు

- హైడ్రా 111 జీవో పరిధికి రాదు
- 111 జీవో గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురికావొద్దు
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి



మొయినాబాద్ రూరల్, ఆగస్టు 27: కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు హైడ్రా విషయంలో దుష్ప్రచారం చేయడం తగదని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కీసరి సంజీవరెడ్డి అన్నారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా 111జీవో పరిధిలోకి రాదన్నారు. మంగళవారం ఆయన అజీజ్‌నగర్‌లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లోని చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలనే హైడ్రా అధికారులు కూల్చివేస్తుందన్నారు. 111జీవో పరిధి అక్రమ నిర్మాణాలను కూడా హైడ్రా కూల్చి వేస్తుందని కొన్ని మీడియా సంస్థలు అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 111జీవో పరిధి భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న సామాన్యులు భయాందోళన చెందుతున్నారని చెప్పారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. దీనిపై ప్రజలు భయాందోళన చెందొద్దని చెప్పారు. హైడ్రా 111జీవో పరిధికి వెళ్లదని, దీంతో మాకు సంబంధమే లేదని హైడ్రా కమిటీ కమిషనర్ రంగనాథే ఇటీవల ఓ ప్రకటనలో తెలిపారని గుర్తుచేశారు. ఇటీవల రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారన్నారు. 111 జీవోపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన ఉందన్నారు. కొన్ని మీడియా సంస్థలు చేసే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని తెలిపారు. హైడ్రా రాజకీయాలకు అతీతంగా పనిచేస్తోందన్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణలనే తొలగిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా కమిటీని వేసిందన్నారు. గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాలకు రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు.

విలీన పంచాయతీలను పునరుద్ధరించాలి


కలెక్టరేట్ వద్ద మాట్లాడుతున్న నాయకులు

వికారాబాద్, ఆగస్టు 27: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం మున్సిపాలిటీలో కలిపిన ఆరు గ్రామాలను మున్సిపల్ నుంచి తొలగించి పంచాయతీలుగా పునరుద్ధరించాలని మద్గుల్ చిట్టెంపల్లి కౌన్సిలర్ గోపాల్ అన్నారు. మంగళవారం కలెక్టర్‌ను కలిసి విలీన గ్రామాలు మద్గుల్ చిట్టంపల్లి, గుడిపల్లి బూర్గుపల్లి, ధన్నారం, గిర్గెట్‌పల్లి, కొంపల్లిలను గ్రామ పంచాయతీలుగా పునరుద్ధరించాలని కోరారు. వ్యవసాయిక గ్రామాలను మున్సిపాలిటీలో కలిపారన్నారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఎన్నికల్లో పంచాయతీలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విలీన గ్రామాలను పంచాయతీలుగానే ఉంచేందుకు స్పీకర్ సుముఖంగా ఉన్నారన్నారు. కలెక్టర్‌ను కలిసిన గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

'ఇన్ఫోసిస్'లో వర్క్‌ఫ్రం హోంను ఎత్తేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న హాస్టల్స్ అసోసియేషన్ నిర్వాహకులు

ఘట్‌కేసర్, ఆగస్టు 27: పోచారం ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో వర్క్ ఫ్రం హోంను ఎత్తేసి కార్యాలయంలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పోచారం ఐటీ కారిడార్ హాస్టల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమర్‌నాథ్ డిమాండ్ చేసారు. మంగళవారం క్యాంపస్ వద్ద వర్క్ ఫ్రం హోం విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు, బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి కోసం 450 ఎకరాల భూమిని ఇన్ఫోసిస్ సంస్థకు ఇచ్చామని గుర్తుచేశారు. కరోనా వచ్చినప్పటి నుంచి వర్క్ ఫ్రం హోంనే అమలు చేస్తున్నారన్నారు. దీంతో అనేక రంగాల కార్మికులు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 10శాతం మంది ఉద్యోగులే కార్యాలయానికొచ్చి విధులు నిర్వహిస్తున్నారని, దీన్ని 100శాతానికి పెంచాలన్నారు. ఐటీ సంస్థలను నమ్ముకుని ఈ చుట్టుపక్కల, నగరంలో 40వేల హాస్టళ్లు ఉన్నాయన్నారు. ఇన్ఫోసిస్ సంస్థను నమ్ముకొని నిర్మించిన హాస్టళ్లలో ఉద్యోగులు ఎవరూ లేక నిర్వాహకులు నష్టాలపాలవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'లుక్ ఈస్ట్' పాలసీలో భాగంగా మరిన్ని కంపెనీలను ఇక్కడికి తీసుకురావాలన్నారు. ఇన్ఫోసిస్ సంస్థలో ఎకరాలకొద్దీ ఖాళీ స్థలం ఉందన్నారు. ఇన్ఫోసిస్ ప్రతినిధులకు, కేంద్ర, రాష్ట్ర మంత్రులకు, అధికారులకు వినతిపత్రాలు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, కరుణాకర్, మహీధర్, సుధీర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, రాంరెడ్డి, హాస్టల్స్ అసోసియేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

కార్మికులపై పనిభారం తగ్గించాలి


హకీంపేట ఆర్టీసీ డిపో వద్ద ఆందోళన చేస్తున్న ఉద్యోగులు


ఇబ్రహీంపట్నం డిపో వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

శామీర్‌పేట/ఇబ్రహీంపట్నం, ఆగస్టు 27: కార్మికులపై రోజురోజుకూ పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించి అధికారుల వేధింపులను ఆపాలని ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేశారు. అపరిష్కృత సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. మంగళవారం హకీంపేట ఆర్టీసీ డిపో వద్ద జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళనచేశారు. సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని, బాండ్ డబ్బులు ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆర్టీసీ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం డిపో వద్ద నల్ల కార్మికులు నిరసన తెలిపారు. పీఆర్సీ ప్రకారం వేతనాలివ్వాలని, ప్రయాణికులకు సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.

ప్రతీఒక్కరు కేన్సర్ టెస్ట్ చేయించుకోవాలి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీంద్ర యాదవ్

యాలాల, ఆగస్టు 27: ప్రతీఒక్కరు తప్పనిసరిగా కేన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీంద్ర యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత కేన్సర్ పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి స్పందన లభించింది. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 236 మంది హాజరయ్యారు. వీరందరినీ పరీక్షించి డాక్టర్లు వీరిలో 17మందికి వ్యాధి లక్షణాలు ఉన్నట్లు అనుమానించి హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే ఆస్పత్రికి తరలించినట్లు డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీంద్ర యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి, విద్య, వైద్యాధికారులు భువనేశ్వరి, గోపాల్, రేణుక, రాజేశ్వరి, సీహెచ్‌వో రాజ్‌కుమారి, సీనియర్ అసిస్టెంట్ బసయ్యగౌడ్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు సమస్యలు పరిష్కరించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్

తాండూరు, ఆగస్టు 27: వార్డు సమస్యలు పరిష్కరించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి మున్సిపల్ పరిధి 24వ వార్డు కౌన్సిలర్ సాహు శ్రీలత విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని శివాజీ చౌక్ నుంచి మల్‌రెడ్డి పల్లి మార్గంలో వెళ్లే రోడ్డుపై వేలాది మంది రాకపోకలు సాగిస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఒక రోడ్డు వేస్తే ఆరు వార్డుల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, వెంటనే రోడ్డు వేయించేలా చూడాలని కోరారు. మల్‌రెడ్డిపల్లి లోని 2వ వార్డు ప్రజలు, 25వ వార్డు, ఇందిరానగర్‌లోని వార్డుల ప్రజలు వినియోగిస్తున్నారని వివరించారు. మల్‌రెడ్డి చెరువులో దసరా, బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, నిమజ్జనాలకు సరైన వసతులు లేక ఇబ్బందులు ప్రజలుఎదురవుతున్నాయని బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయించేలా చూడాలని కోరారు. కాగా, తాండూరు పట్టణం సాయిపూర్‌కు చెందిన రాములు అనారోగ్యానికి గురికాగా సీఎం సహాయనిధి నుంచి రూ.2లక్షల 50వేలు మంజూరయ్యాయి. ఈచెక్కును ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ సభ్యుడు పటోళ్ల నర్సింహులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం

తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోజూ అల్పాహారం అందిస్తూ ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. అల్పాహారం అందిస్తున్న నజీర్‌ను అభినందించారు. అనంతరం నగరేశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, మాజీ కౌన్సిలర్లు సర్దార్ ఖాన్, నర్సింహులు, డాక్టర్ సంపత్, వెంకటేష్ మహరాజ్ పాల్గొన్నారు.

మైల్వార్ సమస్యలపై విన్నపం

బషీరాబాద్: మైల్వార్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. తాండూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేను కలిసి మైల్వార్ నుంచి కంసాన్‌పల్లి వరకు బీటీ రోడ్డు మరమ్మతు, గ్రామ దేవత ఆలయం నుంచి గోరుగుట్ట వద్దకు ఫార్మేషన్ రోడ్డు, స్థానికంగా బస్‌షెల్లర్, సైడ్‌డ్రైన్లు అవసరం ఉందని కోరగా సానుకూలంగా స్పందించినట్లు వారన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సోంపల్లి బిచ్చిరెడ్డి, శ్రీహరి, నగేష్ తదితరులున్నారు.

క్రైం కార్నర్

భూమి అమ్మనివ్వకుంటే పొడిచి చంపుతా

● మద్యం సీసాతో యువకుడి హల్‌చల్ ● భార్య, అతడి తల్లికి బెదిరింపులు



తల్లిని చంపుతానని బెదిరిస్తున్న యువకుడు

బషీరాబాద్, ఆగస్టు 27: తనను భూమి అమ్మనివ్వకుంటే పొడిచి చంపేస్తానని ఓ యువకుడు భార్య, అతడి తల్లిపై మద్యం సీసాతో హల్‌చల్ చేశాడు. వెంట తీసుకువచ్చిన మద్యం సీసాను పగలగొట్టి బాటిల్ ముక్కను చేత బట్టుకుని వెంబడించగా వారు భయభ్రాంతులకు గురై పరుగులు పెట్టారు. ఈ సంఘటన బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట మంగళవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎక్మాయి గ్రామానికి చెందిన యువకుడు శాంత్‌కుమార్ లారీ కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల లారీ ఫైనాన్స్ కట్టకపోవడంతో తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ క్రమంలో అతడు తాను భూమి అమ్మేస్తానని తల్లి కాంతమ్మకు చెప్పాడు. ఇంతకు ముందు భూమి అమ్మి లారీ తీసుకొచ్చావని, మళ్లీ భూమి అమ్మితే, భార్య, పిల్లాడి పరిస్థితి ఏంటాని తల్లి ఒప్పుకోలేదు. సోమవారం రాత్రి నుంచి ఆ యువకుడు ఇంట్లో ఉన్న తల్లి, అతడి భార్యను వేధిస్తూ చంపుతానని బెదిరించినట్లు తెలిసింది. మంగళవారం ఉదయం యువకుడి భార్య, అతడి తల్లి బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించి యువకుడిపై ఫిర్యాదు చేశారు. అప్పటికే విషయం తెలుసుకున్న యువకుడు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాడు. వెంట తీసుకువచ్చిన బాటిల్‌ను పగలగొట్టి పోలీస్‌స్టేషన్‌లోంచి బయటకు వచ్చిన తల్లి, భార్యపై పోలీస్‌స్టేషన్ ఎదుట రోడ్డుపై చంపేస్తానని మరోసారి బెదిరిస్తూ హంగామా చేశాడు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ బాలకిషన్, సిబ్బంది పోలీస్‌స్టేషన్ బయటకు వచ్చి యువకుడితో నీకేం కావాలంటూ సముదాయించగా వినిపించుకోలేదు. అంతటితో ఆగకుండా ఆ యువకుడు చేతిలో ఉన్న మద్యం సీసా ముక్కతో ఆగ్రహంతో ఊగిపోతూ తల్లిపైకి వెళ్లసాగాడు. దీంతో పోలీసులు ఆ యువకుడిని, ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళలను అక్కడి నుంచి ఇంటికి పంపించేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్ టౌన్, ఆగస్టు 27: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పంకజ్ రామ్(48) తన కూతురు పూజా కుమారితో కలిసి సోమవారం రాత్రి బైక్‌పై వెళ్తుండగా మండలంలోని మురహరిపల్లి గ్రామ సమీపంలో వేగంగా వస్తున్న కారు ఢీకొంది. దీంతో పంకజ్‌కుమారి అక్కడికక్కడే మృతిచెందగా పూజకుమారికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి కుంటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

మూడుచింతలపల్లి, ఆగస్టు 27: అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన రాకేశ్ సిర్వి కొంత కాలం నుంచి శామీర్‌పేట్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో కిరాణ దుకాణ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఇటీవల వ్యాపారంలో నష్టపోవడంతో మనస్తాపానికి గురవుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడి రిమాండ్

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 27: చోరీకి పాల్పడిన నిందితున్ని ఘట్‌కేసర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. క్రైం సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌కు చెందిన మహ్మద్ అక్రం ఈనెల 2న ఇంటికి తాళంవేసి కుటుంబసభ్యులతో కలిసి నగరంలోని మలక్‌పేట్‌కు బంధువుల ఇంటికి వెళ్లాడు. ఇంటితాళం పగులగొట్టిన విషయాన్ని స్థానికులు గమనించి అక్రంకు తెలిపారు. ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లోని రెండుజతల వెండి పట్టగొలుసులు, తనకూతురుకు సంబంధించిన ఒక జత వెండి పట్టగొలుసులు అపహరణకు గురయ్యాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 26న ఘట్‌కేసర్ బస్టాండ్ అవరణలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మహేందర్‌ను తనిఖీచేయగా అతడి వద్ద నుంచి రెండు జతల వెండి పట్టు గొలుసులు, ఒక చిన్న పట్టగొలుసులు లభించాయి. దీంతో నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. ఈ మేరకు వెండి పట్టగొలుసులను స్వాధీనం చేసుకుని నిందితున్ని రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు క్రైం సీఐ తెలిపారు.

కుక్కల దాడిలో జింక మృత్యువాత



కుక్కల దాడిలో మృత్యువాతపడిన జింక

పూడూరు, ఆగస్టు 27: మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో కుక్కల దాడిలో జింక మృత్యువాతపడింది. ఈ అటవీ ప్రాంతంలో గతంలోనూ కుక్కలు జింకలపై దాడి చేయడంతో ఎన్నో జింకలు మృత్యువాతపడ్డాయి. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు పలుమార్లు వివరించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. కుక్కల బారినుంచి జింకలను కాపాడాలని కోరుతున్నారు.

ఎన్కెపల్లిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు



గుప్త నిధుల కోసం తవ్విన గుంత

పూడూరు, ఆగస్టు 27: ఎన్కెపల్లిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్కెపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దయాకర్ మంగళవారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపినట్లు గుర్తించాడు. అక్కడ నిమ్మకాయలు, వాటర్ బాటిల్ ఇతర వస్తువులు పడేసి ఉండగా గమనించాడు. దీన్ని బట్టి గుప్తనిధుల కోసమే గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపారని దయాకర్ అనుమానం వ్యక్తం చేశాడు.

హత్యాయత్నం, అట్రాసిటీ కేసులో నిందితుడికి జీవిత ఖైదు

యాలాల, ఆగస్టు 27: హత్యాయత్నం, అట్రాసిటీ కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ ఎల్బీనగర్ స్పెషల్ సెషన్స్ జడ్జి భవాని తీర్పునిచ్చినట్లు వికారాబాద్ ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని విశ్వనాథ్‌పూర్ గ్రామానికి చెందిన నింగగళ్ల అంబరప్ప, అదే గ్రామానికి చెందిన షేక్ మహబూబ్‌లు కలిసిమెలిసి కూలి, డ్రైవింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తుండేవారు. అయితే అంబరప్పకు తన భార్యతో అక్రమ సంబంధం ఉందని షేక్ మహబూబ్‌కు అనుమానం వచ్చింది. దీంతో ఇది మనస్సులో పెట్టుకున్న షేక్ మహబూబ్, ఆయన కుటుంబసభ్యులు కలిసి 15 జూన్ 2020న అంబరప్ప తన కొడుకు, కోడలుతో గ్రామంలో కల్లు తీసుకోని వెళ్లి వస్తున్న సమయంలో మార్గమధ్యలో షేక్ మహబూబ్ తమ్ముడు షేక్ హైమద్ వారిని కులం పేరుతో దూషించి తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేశాడు. అప్పట్లో తాండూరు డీఎస్పీగా ఉన్న లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదాలు విన్న జిల్లా స్పెషల్ జడ్జి నిందితుడు షేక్ హైమద్‌కు జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు.

యూట్యూబర్‌పై దాడి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 27: ఓ యూట్యూబర్‌పై దాడిచేసిన ఘటనలో ఇద్దరిపై పోచారం ఐటీసీ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ రాజువర్మ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నగరంలోని మలక్‌పేట్‌కు చెందిన సురేష్‌యాదవ్ లా చదువుతూ ఉస్మానియా యూనివర్సిటీలోని డీ హాస్టల్‌లో ఉంటూ యూట్యూబ్ వీడియోలు చేస్తుంటాడు. మంగళవారం మధ్యాహ్నం వెంకటాపూర్‌లోని నీలిమ మెడికల్ కళాశాల భవన నిర్మాణాలతో పాటు బఫర్‌జోన్‌లో ప్రహరీ నిర్మాణాన్ని చిత్రీకరిస్తుండగా అనురాగ్ విద్యాసంస్థ ప్రతినిధులు కరుణాకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డిలు అడ్డుకొని దాడిచేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఇదిలా ఉండగా అనురాగ్ యూనివర్సిటీ బాలికల హాస్టల్‌లోకి యూట్యూబర్ సురేష్‌యాదవ్ అక్రమంగా ప్రవేశించి వీడియోలు తీస్తున్నాడని అనురాగ్ ప్రతినిధి కరుణాకర్‌రెడ్డి పోచారం ఐటీసీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తమను అసభ్యకర పదజాలంతో దూషించారని, మీరెవరు నన్ను అడ్డుకోవడానికి అని దూషించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రుణాల మంజూరులో జాప్యం

● రైతుల నిరసన



ధారూరు ఎస్బీఐలో రుణాల కోసం వచ్చిన రైతులు

ధారూరు, ఆగస్టు 27: పంట రుణాల మంజూరులో బ్యాంకు అధికారులు మంజూరులో జాప్యం చేస్తున్నారని రైతులు మంగళవారం ధారూరు ఎస్బీఐ బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తంచేశారు. రుణాల రెన్యూవల్ కోసం బ్యాంకు చుట్టు తిప్పుకుంటున్నారని బ్యాంకు పరిధిలోని రైతులు తెలిపారు. ప్రభుత్వం రుణాలు మాఫీ చేసిన తర్వాత తిరిగి రుణాల మంజూరు చేస్తామని దరఖాస్తులు తీసుకున్న బ్యాంకు అధికారులు రేపు మాపు అంటూ దాటవేస్తున్నారని వారు అన్నారు. రుణమాఫీ అయిన తమకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో లబ్ధి పొందాలి



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ టౌన్, ఆగస్టు 27: ప్రతీఒక్కరు సీఎంఆర్‌ఎఫ్ కింద లబ్ధి పొంది మెరుగైన చికిత్స పొందాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన పలువురు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ 4వ, వార్డు కౌన్సిలర్ తుడుం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: మజీద్‌పూర్‌కు చెందిన సత్యనారాయణ ఆనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో వైద్యచికిత్సను పొంది కోలుకున్నారు. అనంతరం ఆ బాధితుడు ప్రభుత్వ ఆర్థికసాయం కోసం సీఎం సహాయనిధి కిందదరఖాస్తు చేసుకున్నాడు. సత్యనారాయణ దరఖాస్తును ప్రభుత్వం పరిశీలించి ఆర్థిక సాయం కింద రూ.51వేలు మంజూరు చేసింది. ఈ చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, లాలయ్య పాల్గొన్నారు.

కీసర రూరల్: అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందిన నాగారం మున్సిపాలిటీ 17 వార్డు రవీంద్రనగర్ కాలనీకి చెందిన చిన్నం యశోదకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మంగళవారం ఆయన కార్యాలయంలో ఆమెకు అందజేసారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా



కర్ణాటక మాజీ మంత్రిని సన్మానిస్తున్న తండావాసులు

కులకచర్ల, ఆగస్టు 27: మండలంలోని చెల్లాపూర్ నుంచి తండా వరకు రోడ్డు ఇబ్బందిగా ఉందని తండా వాసులు వివరించడంతో ఉన్నతాధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని కర్ణాటక మాజీ మంత్రి బాబురావు చౌహాన్ తెలిపారు. మండలంలోని హన్మ్యానాయక్ తండాలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో కర్ణాటక మాజీ మంత్రి, అఖిల భారత బంజార సేవా సంఘం అధ్యక్షుడు బాబురావు చౌహాన్ పాల్గొనగా తండావాసులు ఆయనను సన్మానించారు. చెల్లాపూర్ నుంచి తండా వరకు రోడ్డు అధ్వానంగా మారిందని ఇక్కడి ఉన్నతాధికారులతో మాట్లాడి బీటీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాందిబాయి, మాజీ ఉప సర్పంచ్ చందర్, పాఠశాల హెచ్ఎం దేవులనాయక్ పాల్గొన్నారు.

తరుణ్‌చుగ్‌తో మారుతీకిరణ్ భేటీ

పరిగి, ఆగస్టు 27: బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి తరుణ్ చుగ్‌ను మంగళవారం దేశరాజధానికి ఢిల్లీలో బీజేపీ పరిగి నియోజకవర్గ ఇన్‌చార్జి బి.మారుతీకిరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తరుణ్‌చుగ్ రచించిన మోదీ పాలన విజయాలు పుస్తకంతోపాటు, ప్రధాని మోదీ చిత్రపటాన్ని తరుణ్‌చుగ్ మారుతికిరణ్‌కు బహూకరించారు.

ఆలయ భూములు కాపాడండి



ఎంపీకి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

దోమ, ఆగస్టు 27: తమ గ్రామంలో అన్యాక్రాంతమైన సంజీవ స్వామి దేవాలయ భూములను కాపాడాలని బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు శేరి రాంరెడ్డి దొంగ ఎన్కెపల్లి గ్రామస్తులతో కలిసి మంగళవారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కిష్టారెడ్డి, నాయకులు ఆంజనేయులు, నర్సింహులు, నాగేంద్రం, చెన్నయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైనే నూర్పిడి

● వాహనదారులకు ఇబ్బందులు



రోడ్లపై పోసిన పెసర, మినుము

కొడంగల్ రూరల్, ఆగస్టు 27: రైతులు వానాకాలం సీజన్‌లో సాగు చేసిన పెసర, మినుము పంటలు చేతికి వచ్చాయి. రైతులు పంటపొలాల నుంచి పెసర, మినుము పంటలను కోసి సమీపంలో గల రోడ్లపై నూర్పిడి చేస్తున్నారు. మండలంలోని కస్తూరిపల్లి, రావులపల్లి, ఇందనూర్ తదితర గ్రామాల రైతులు రోడ్లపై నూర్పిడిలు చేస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

విద్యార్థులతో బైక్‌పై నీళ్లు తెప్పిస్తారా?



బైక్‌పై వెళ్తున్న విద్యార్థులు

బషీరాబాద్, ఆగస్టు 27: విద్యాబుద్ధులు చెబుతారని పాఠశాలకు పంపిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులకు బైకునిచ్చి నీటిని తెప్పించడంపై స్థానికంగా చర్చనీయంశమైంది. ఈ ఘటన బషీరాబాద్‌లో మంగళవారం ఉదయం జరిగింది. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల(బాలురు)లోని ఇద్దరు విద్యార్థులకు ఉపాధ్యాయులు రెండు డబ్బాలిచ్చి బైక్‌పై వెళ్లి తాగునీటిని తీసుకురావాలని పంపారు. దీంతో విద్యార్థులను చూసిన పలువురు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని మండిపడ్డారు. ఓ పక్క పోలీస్ ఉన్నతాధికారులు మైనార్లకు బైకులు ఇవ్వరాదని పదేపదే హెచ్చరిస్తున్నా ఇలా పనులకు పంపడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యావంతులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



కులకచర్ల: పుట్టపహాడ్ పాఠశాలలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు

కులకచర్ల, ఆగస్టు 27:మండలంలోని పుట్టపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం దేవుజానాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషాధారణలతో ముస్తాబయ్యారు. పాఠశాల ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పోటీలు పడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం, వెంకటయ్య, సత్యం, వెంకటేశ్ పాల్గొన్నారు.

దోమ:మండలంలోని తిమ్మాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్‌బాబు, నోడల్ అధికారి వెంకట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: శామీర్‌పేట మండలం దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో శ్రీక్రిష్ణాజన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరయాంజాల్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు దాదాపు 50మంది పిల్లలను రాధా, శ్రీకృష్ణుడి వేషధారణ చేశారు. ఆలయ అభివృద్ధి మాజీ చైర్మన్ దాసరి గోపాల్‌రెడ్డి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, వేడుకల ఆర్గనైజర్లు దాసరి గోపాల్‌రెడ్డి, పట్నం నర్సింహ్మారెడ్డి, పిన్నింటి ధర్మారెడ్డి, తదితర భక్తులు పాల్గొన్నారు.

పూడూరు: మండల పరిధిలోని చెన్‌గోముల్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణులు, గోపికల వేషాధారణలో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహిపాల్, సోనిబాయి, స్వాతి, సరస్వతి, పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పోలీసుల విధులకు ఆటంకం.. ఇద్దరికి జైలు శిక్ష

కొడంగల్, ఆగస్టు 27: విధి నిర్వహణలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించి దురుసుగా ప్రవర్తించిన కేసులో ఇద్దరికి కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయాధికారి శ్రీరామ్ ఆరు నెలలు జైలు శిక్ష, రూ.2వేలు జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చినట్లు కొడంగల్ ఎస్ఐ జీవీ.సత్యనారాయణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మే 26, 2015న కొడంగల్ మండలంలోని హస్నాబాద్‌లో ఆంజనేయులు, పాలేరు అయిన భీమయ్యలు గొడవపడుతున్నారని సమాచారం రావడంతో అప్పటి ఎస్ఐ సత్యనారాయణరెడ్డి పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. అక్కడ చాలా మంది గుమిగూడటంతో రాత్రి అయిందని అందరూ తమ, తమ ఇళ్లకు వెళ్లిపోవాలని కోరగా బోయిని అశోక్, పెద్ద బోయిని శివరాజ్‌లు మేము పోము అని తోపులాటతో దురుసుగా ప్రవర్తించారు. ఈ విషయమై అప్పటి ఎస్ఐ సత్యనారాయణరెడ్డి ఫిర్యాదు మేరకు కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి సీఐ శ్రీనివాస్‌రెడ్డి చార్జిషీట్ దాఖలు చేయగా వాదోపవాదాలు విన్న న్యాయాధికారి నేరస్తులకు ఆరు నెలల జైలు శిక్ష, రూ.2వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ జీవీ.సత్యనారాయణ తెలిపారు. ఈ కేసులో ఏపీపీ అభినవ్, అప్పటి కొడంగల్ హెడ్ కానిస్టేబుల్ జానకిరాములు, ఎస్ఐ సత్యనారాయణరెడ్డి, సీఐలు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రస్తుత ఎస్ఐ సత్యనారాయణ, కోర్టు మానిటర్ అధికారి వీరన్న, సీడీవో రమేశ్ నేరస్తులకు శిక్షపడేలా చేశారని ఎస్ఐ తెలిపారు.

దళిత బంధు నిధులు విడుదల చేయాలి

వికారాబాద్, ఆగస్టు 27: దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని కలెక్టరేట్ ఎదుట మంగళవారం ఎదుట దళితబంధు సాధన సమితి సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వం దళితుల కోసం దళిత బంధు ఏర్పాటు చేసి దళితుల అభివృద్ధికి పాటుపడిందని అలాగే ఈ ప్రభుత్వం కూడా దళితుల అభివృద్ధి సాధనకు కృషి చేయాలన్నారు. దళితుల బంధువులకు దసరా లోపు విడుదల చేసి దళితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంటన్న మాదిగ, రామన్న, శ్రీనివాస్, వెంకటయ్య, అశోక్, శ్రీను కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

మోమిన్‌పేట్/బషీరాబాద్, ఆగస్టు 27: 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి పూర్ణచందర్‌రావు, తహసీల్దార్ మనోహరచక్రవర్తి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అదేవిధంగా బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్ అన్నారు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం బీఎల్‌వోలతో మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితా అందించడంలో బీఎల్‌వోల పాత్ర కీలకమని సూచించారు.

సంక్షిప్తంగా..

● **మేడ్చల్ టౌన్:** మేడ్చల్ పట్టణంలోని సబ్‌స్టేషన్ పరిధిలో చేపడుతున్న మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీ, వినాయక్ నగర్ 1, వినాయక్ నగర్ 2, అయ్యప్ప ఆలయం, ఎల్లమ్మ ఆయలయం, బెంగులూరు బేకరి, మేయిన్ మార్కెట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

● **వికారాబాద్:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరు కావటం సంతోషకరమైన విషయమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో 5 నెలలు అక్రమంగా జైలులో ఉంచిన తర్వాత న్యాయం గెలిచిందన్నారు. కుట్రకోణంలో పెట్టిన కేసులపై సర్వోన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడం పార్టీకి శ్రేణులకు ఎంతో బలాన్నిచ్చిందన్నారు.

● **నవాబుపేట:** ఆర్కతలలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. గత కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా లేక ప్రజలు అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకాధికారుల పాలనలో ఆర్కతల గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయని వాపోయారు. తాగునీటి కోసం మహిళలు గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లోని బోర్లకు పరుగులు తీయాల్సిన పరిస్థితి దాపరించిందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

● **కులకచర్ల:** విశ్రాంత ఉద్యోగుల సంఘం పరిగి నియోజకవర్గం అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు కులకచర్లకు చెందిన గరామోని సత్తయ్య ముదిరాజ్(90) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన బీసీ ఐక్యత కోసం కృషి చేశారు. . ఉపాధ్యాయుడిగా ఎంతో మందికి సేవలందించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి పట్ల పలువురు సంతాపం ప్రకటించారు. సత్తయ్య అంత్యక్రియలను కుటుంబ సభ్యులు మంగళవారం నిర్వహించారు.

● **కొడంగల్:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెడికల్ హెల్త్ అధికారి పకీరప్ప అన్నారు. పట్టణంలోని అన్ని వసతి గృహాల్లో మంగళవారం ఆల్ఫాసైక్-5 దోమల నివారణ మందును మున్సిపల్ సిబ్బందితో పిచికారి చేయించారు.

● **పూడూరు:** అర్హతగల రైతులకు పంట రుణం మాఫీ అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పాక్స్ చైర్మన్ సతీష్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమాన్ని అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

● **ఘట్‌కేసర్ రూరల్:** హెచ్ఎస్‌బీసీ హ్యాకథాన్ విజేతగా మండలంలోని వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ సీఎస్‌సీకి చెందిన గడ్డం రోహిత్ విజేతగా నిలిచారు. హైదరాబాద్ పరిసరాలలోని పలు కళాశాలలకు చెందిన 4500 మంది విద్యార్థులు ఈ హ్యాకథాన్‌లో పాల్గొన్నారు. మంగళవారం రోహిత్‌ను అభినందించి రూ.40వేల నగదు పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ విష్ణుమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

● **మేడ్చల్ టౌన్:** స్థానిక మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వాష్ ఇనిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి శిబిరాన్ని ప్రారంభించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లేష్‌గౌడ్, మర్రి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **మేడ్చల్ టౌన్:** తెలంగాణ ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు మంగళవారం మేడ్చల్ మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం పద్మ, కార్యదర్శి గడప నవీన్, జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

● **తాండూరు రూరల్:** ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు తాండూరు మండలం కరన్‌కోట్ పోలీసులు చెంగోల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించారు.

● **తాండూరు రూరల్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల్లో నీరు నిలిచి పంటలు ఎర్రబారుతున్నందున పంటలను రక్షించుకునేందుకు రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. మండలంలోని అంతారం రైతువేదికలో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పంటల రక్షణపై సూచనలు చేశారు. పంట మొలకదశలో మొక్కల సాంద్రత లేకుంటే మళ్లీ విత్తుకోవాలన్నారు.